# అహం

ఒక కవి ఒక సభలో ఈవిధంగా ఉపన్యసిస్తున్నాడు-

"మీరు కనిపెట్టారో లేదోగాని నేను తిక్కనకంటె గొప్పవాణ్ణి. నా కవిత్వంలో తిక్కన కవిత్వంలోవున్న గుణాలకంటె గొప్ప గుణాలున్నవి. ఇంతవరకు భారతదేశంలో పుట్టిన వాళ్ళలో తిక్కనకంటె గొప్ప కవిని నేనే...."

ఒక సభికుడు చివాలునలేచి-"తిక్కనకంటె మీరు గొప్ప కవులను కోటానికి దృష్టాంతరం ఏమిటి?"

"దృష్టాంతరమా?....దృష్టాంతరమా" అని నట్లుకొట్టటం మొదలు పెట్టాడు కవి.

"ఇంకో సభికుడు లేచి ఈ విధంగా జవాబు చెప్పాడు-

"దృష్టాంతరాలకేం, కావలసినన్ని ఉన్నాయ్. తిక్కనా కవిత్వం రాశాడు, వీరు కవిత్వం రాశాదు. తిక్కనా పుట్టాడు; వీరూ పుట్టారు. వీటిని బట్టి తిక్కనకూ వీరికీ చాలా పోలిక లున్నవని విశదం అవుతూంది. ఇక తిక్కనకంటె ఈయన గొప్ప వాడెలాగంటారా? తిక్కన చచ్చాడు; ఈయన చావలేదు" అని కూర్చున్నాడు.

కవి తెల్లమొహం వేశాడు.

)o....o(